గురజలో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలో సమస్యాత్మక గ్రామమైన గురజలో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్ ఇంకా కొనసాగుతోంది. ఆ గ్రామంలో పోలింగ్ రోజు, ఆ తర్వాత ఇరు గ్రూపుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. దీన్ని ఎస్ఐ డి.వెంకట్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని చిరుకోట తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్లు ఎత్తివేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మంత్రులుగా.. కొలుసు, నిమ్మల..

జాక్‌పాట్ కొట్టిన కొలుసు పార్థసారథి

పితాని, రఘురామ, కామినేనికి నిరాశ

క్షత్రియులకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై విమర్శలు

టిటిడి ఛైర్మన్ పదవి క్షత్రియులకు ఇవ్వనున్నట్లు ప్రచారం

రఘురామకు ఆ పదవి దక్కేనా అంటూ చర్చ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రాష్ట్ర మంత్రులుగా పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన ఎంఎల్ఎలు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధికి అవకాశం దక్కింది. బుధవారం వీరిద్దరూ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాలకొల్లు, నూజివీడు నియోజకవర్గాల్లో వారి అనుయాయులు సంబరాలు చేసుకున్నారు. విభజిత జిల్లాల ఆధారంగా ఏడుగురు ఎంఎల్ఎలకు ఒక మంత్రి పదవి చొప్పున కేటాయించినట్లు చెబుతున్నారు. అందులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో కాపు సామాజిక తరగతికి చెందిన పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుకు, ఏలూరు జిల్లాలో యాదవ సామాజిక తరగతికి చెందిన నూజివీడు ఎంఎల్ఎ కొలుసు పార్థసారధికి అవకాశం దక్కింది. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి నిమ్మలకు మంత్రి పదవి ఖాయమనే ప్రచారం విస్తృతంగా సాగింది. ప్రతిపక్షంలో ఉండగా రాజకీయంగా నిమ్మల ముందుకు సాగిన తీరు పార్టీకి జిల్లాలో ఎంతగానో ఉపయోగపడిందనే అభిప్రాయం ఉంది. అనుకున్నట్లుగానే నిమ్మల రామానాయుడుని మంత్రి పదవి వరించింది. ఎన్నికల ముందు వైసిపి నుంచి టిడిపిలో చేరిన కొలుసు పార్థసారధి జాక్‌పాట్ కొట్టారనే చర్చ సర్వత్రా నడుస్తోంది. ఈయనకు సామాజిక తరగతి కలిసొచ్చిన అంశంగా చెబుతున్నారు. మంత్రి పదవులపై రెండు జిల్లాల్లోని సీనియర్ నాయకులంతా గంపెడాశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణకు ఈసారీ మంత్రి పదవి ఖాయమని ప్రముఖంగా వినిపించింది. శెట్టిబలిజ సామాజిక తరగతి కోటాలో ఆయన మంత్రి అవుతారని అంతా భావించారు. అయితే పితానిని పక్కన పెట్టి ఎన్నికల ముందు వైసిపి నుంచి టిడిపిలో చేరి రామచంద్రాపురం ఎంఎల్ఎగా గెలుపొందిన వాసంశెట్టి సుభాష్‌కు శెట్టిబలిజ కోటాలో మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో పితాని అనుయాయులంతా తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. వైసిపిపై తిరుగుబాటు జెండా ఎగురవేసి, ఉండి నుంచి టిడిపి ఎంఎల్ఎగా గెలుపొందిన కనుమూరి రఘురామకృష్ణంరాజుకు మంత్రి పదవి ఖాయమని అంతా భావించారు. ఆయనకూ నిరాశే మిగిలింది. మంత్రివర్గంలో క్షత్రియ సామాజిక తరగతికి చోటు దక్కకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో టిడిపి నుంచి రఘురామకృష్ణంరాజు, జనసేన నుంచి ఉంగుటూరు ఎంఎల్ఎగా పత్సమట్ల ధర్మరాజు ఎన్నికయ్యారు. దీంతో జిల్లాకు క్షత్రియ కోటాలో ఒక మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా సాగింది. టిటిడి ఛైర్మన్ పదవి క్షత్రియ సామాజిక తరగతికి ఇవ్వనున్నట్లు ప్రచారం సాగుతోంది. రఘురామకృష్ణంరాజుకు టిటిడి ఛైర్మన్ పదవి ఇచ్చి బుజ్జగిస్తారా అనే చర్చ సర్వత్రా నెలకొంది. స్పీకర్ పదవి రఘురామకు ఇస్తారని ప్రచారం సాగుతున్నప్పటికీ అది ఎంతవరకూ నెరవేరుతుందో వేచిచూడాల్సి ఉంది. ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన బిజెపి ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్‌కు బిజెపి కోటాలో మంత్రిపదవి ఖాయమనే అభిప్రాయం వ్యక్తమైనా ఆయనకు అవకాశం దక్కలేదు. దీంతో ఆయన అనుయాయులు తీవ్ర నిరాశకు గురయ్యారు. మంత్రులు ఎవరనేది తేలిపోవడంతో జిల్లాకు చెందిన మంత్రులకు ప్రధానమైన శాఖలు దక్కేనా అనే చర్చ నడుస్తోంది.

మోగనున్న బడిగంటలు..

నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

రెండు జిల్లాల్లో పాఠశాల విద్యార్థులు దాదాపు 5.52 లక్షలు

ప్రభుత్వం మారడంతో నాడు-నేడు పనులపై అయోమయం

3,4,5 తరగతులు ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని డిమాండ్

తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండూ అవసరమంటున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వేసవి సెలవులు ముగిశాయి. గురువారం నుంచి బండిగంట మోగనుంది. దీంతో విద్యార్థులంతా బడిబాట పట్టనున్నారు. ఎండల తీవ్రత తగ్గడంతో పెద్దగా ఇబ్బందిలేని పరిస్థితి ఉంది. రెండు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు దాదాపు నాలుగు వేలకుపైగా ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ పాఠశాలలు పశ్చిమగోదావరి జిల్లాలో 1875, ఏలూరు జిల్లాలో 2,087 వరకూ ఉన్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 5.52 లక్షల మంది విద్యార్థులు విద్య అభ్యశిస్తున్నారు. అధికారికంగా జూన్ 13 నుంచి పాఠశాలలు తెరుస్తున్నప్పటికీ ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తరగతులు ప్రారంభించాయి. ఎల్‌కెజికి సైతం రూ.20 వేలు ఫీజు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. యూనిఫారం, పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడీ గురించి ఎంత చెప్పినా తక్కువే. దీంతో ప్రయివేటు పాఠశాలల్లో పిల్లలను చదివించే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు పెనుభారంగా మారాయి. ప్రయివేటు పాఠశాలలపై ప్రభుత్వ అజమాయిషీ లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు దాదాపు మూడు లక్షలకు పైగా ఉన్నారు. వీరంతా గురువారం నుంచి స్కూళ్లకు వెళ్లనున్నారు. అన్ని స్కూళ్లకూ పుస్తకాలు, విద్యార్థులకు అందించే కిట్లు చేరిపోయాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. అవి ఎప్పటికి అందిస్తారో చూడాల్సి ఉంది. గత ప్రభుత్వం బెల్ట్, బ్యాగ్ వంటివాటిపై సిఎం ఫొటో ముద్రించి అందించారు. గతంలో మిగిలి ఉన్న వాటిని ఈ సంవత్సరం అందిస్తారా అనే సందిగ్ధత నెలకొంది. విద్యాశాఖ అధికారులు మాత్రం వాటిని వెనక్కి పంపించేసినట్లు చెబుతున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడు కింద ప్రభుత్వ స్కూళ్లలో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటివి చేపట్టింది. మొదటి దశ నాడు-నేడు పనులు విజయవంతంగానే సాగాయి. రెండో దశ పనుల్లో మాత్రం సరిగ్గా ముందుకు సాగలేదు. దీంతో రెండో దశ నాడు-నేడు పనులు మాత్రం అసంపూర్ణంగానే మిగిలిపోయాయి. కొత్త ప్రభుత్వం వాటిని పూర్తి చేస్తుందా.. లేక పక్కన పెడుతుందా అనే అనుమానం నెలకొంది. ఆ పనులు ఆగిపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి రానుంది.

పాత విద్యావిధానం అమల్లోకి తెస్తారా?

నూతన విద్యావిధానం పేరుతో గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసింది. దీంతో పదేళ్లలోపు విద్యార్థులు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న హైస్కూళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో ఏజెన్సీ వంటి ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి ఉంది. మైదాన ప్రాంతాల్లో అంత దూరం రోజు పిల్లవాడిని ఒక్కడినే పంపించలేని పరిస్థితి ఉండటంతో ఇంటి దగ్గరకు బస్సు వస్తుందని తమ పిల్లలను చాలామంది ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించారు. ఇది ప్రభుత్వ విద్యను దెబ్బతీసిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై అప్పట్లో ఎన్ని విమర్శలు వచ్చినా అప్పటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. కొత్త ప్రభుత్వమైనా పాత విద్యావిధానాన్ని అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అదే జరిగితే ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య మరింత పెరగనుంది. గత ప్రభుత్వం ప్రాథమిక దశ నుంచి ఇంగ్లీష్ మీడియంను అమలు చేసేందుకు పూనుకుంది. అలాకాకుండా తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండూ అమలు చేయాలని అడుగుతున్నా కాగితాల్లో చూపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేకుండా పోయింది. రెండు మీడియంలు అమలు చేసేలా కొత్త ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.



కేంద్ర బృందంతో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్‌ను కలిసిన కేంద్ర బృందం

ప్రజాశక్తి - ఏలూరు

ప్రధాన మంత్రి అవార్డులు-2023 ఎంపిక కోసం జిల్లాలో పర్యటించిన కేంద్ర ప్రభుత్వ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బృందం సభ్యులైన భూపేంద్రసింగ్, శ్రీవత్సలకు పూలమొక్కలు అందించి కలెక్టర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ప్రధాన మంత్రి అవాస్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, పిఎం స్వానిధి, పిఎం విశ్వకర్మయోజన, పిఎం ముద్రయోజన, హర్‌గర్ జల్ యోజన, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, ప్రధాన మంత్రి పోషణ యోజన, సంబంధించిన వివరాలను వారికి అందించారు.

35 ఏళ్లకు నూజివీడుకు మంత్రి యోగం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

సుమారు 35 ఏళ్ల తరువాత నూజివీడు నియోజకవర్గానికి మంత్రి యోగం లభించిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ నుంచి 1952 నుండి 1972 వరకు వరుసగా ఐదుసార్లు ఎంఎల్ఎగా గెలుపొందిన డాక్టర్ ఎంఆర్.అప్పారావు, 1978, 1989ల్లో గెలుపొందిన పాలడుగు వెంకటరావు మాత్రమే మంత్రులుగా పని చేశారు. ఆ తరువాత ఇప్పుడు నూజివీడు ఎంఎల్ఎ కొలుసు పార్థసారథికి మంత్రి పదవి దక్కింది. రాజకీయ నేపథ్యం గల సారధి గతంలో ఎంఎల్ఎగానూ, మంత్రిగానూ పని చేశారు.

మున్సిపల్ కార్యాలయ బోర్డుపై వైఎస్ఆర్ పేరు ధ్వంసం

సరికాదని వైసిపి నేత అభ్యంతరం: చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

డాక్టర్ వైఎస్ఆర్ మున్సిపల్ పరిపాలనా భవనంపై బోర్డు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ పరిపాలన భవనంపై వైసిపి కౌన్సిలర్లు ఇతర నాయకుల అనుమతితోనే గతంలో బోర్డు ఏర్పాటు చేశారన్నారు. టిడిపి కార్యకర్తలు జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం బోర్డుపై ఉన్న వైఎస్ఆర్ పేరును ధ్వంసం చేశారన్నారు. ఇలాంటి ఆకృత్యాలను మానుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దారుణాలు ఒక విష సంస్కృతి అని అన్నారు. ఇవి మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో పార్టీ సమావేశ నిర్వహణపై విమర్శలు

పురపాలక సంఘ భవనంలో వైసిపి సమావేశం ఏర్పాటు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ కార్యాలయంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసినా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించడం సరికాదంటున్నారు. ఇప్పటికైనా ఇటువంటి వ్యవహారాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు.

వైఎస్ఆర్ అక్షరాలను తొలగించిన బోర్డు

ఖాళీగా ఉన్న బస్సు

నేతల్లో నిరుత్సాం.. ఖాళీగా బస్సు

ప్రజాశక్తి - ఆచంట

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ఆచంట నియోజకవర్గంలో ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గంలో బిసి సామాజిక తరగతికి చెందిన సీనియర్ నాయకులు, నలుగురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసే ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నాయకులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మాజీ మంత్రి పితాని సత్యనారాయణకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో కార్యకర్తల్లో నిరుత్సాహం ఏర్పడింది. ఈ సందర్భంగా బుధవారం చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి పెట్టిన బస్సుల్లో నియోజకవర్గ నుంచి కార్యకర్తలు అంతగా ఆశ చూపలేదు. దీంతో కొన్ని బస్సులు ఖాళీగానే నిలిచిపోయాయి.

మాట్లాడుతున్న మేయర్ షేక్ నూర్జహాన్

టౌన్ ప్లానింగ్ విభాగం కీలకం

మేయర్ షేక్ నూర్జహాన్

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

నగరపాలక సంస్థకు ఆదాయం చేకూర్చడంలో, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో టౌన్ ప్లానింగ్ విభాగం, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీల బాధ్యత ఎంతో కీలకమైందని మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. బుధవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ పాత కౌన్సిల్ హాలులో జరిగిన సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీల సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి, కార్పొరేషన్‌కు ఆదాయం చేకూర్చే దానిలో ప్రధానమైన టౌన్‌ప్లానింగ్ విభాగం, సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలు అయినప్పటికీ వారి నుండి ఆశించిన ఆదాయం, నగర అభివృద్ధి జరగడం లేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడటం, అక్రమ నిర్మాణాలను అరికట్టడం, లేఅవుట్లలో ఖాళీ స్థలాలను కాపాడడం మొదలైన కీలక బాధ్యతలు ప్లానింగ్ సెక్రటరీలపై ఉందన్నారు. సంబంధిత సిబ్బంది ఫీల్డ్‌లో సక్రమంగా తిరిగితే చక్కటి ఫలితం వస్తుందన్నారు. అలా జరగకపోవడం వల్లే నగరంలో చాలా ప్రాంతాలు ఆక్రమణలకు గురి కావడం జరుగుతుందన్నారు. నిర్మిస్తున్న నూతన బిల్డింగుల ప్లాన్లు సక్రమంగా ఉన్నాయో లేదో విధిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతి నిర్మాణంలో కూడా ఇంకుడుగుంట తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన హోర్డింగులు పెరిగిపోయాయని, హోర్డింగ్లకు తగ్గ ఆదాయం కార్పొరేషన్‌కు రావడం లేదన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, అదనపు కమిషనర్ జి.చంద్రయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో ఎసిపి తిరుపతిరావు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు, సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఎపి ఇఎపి సెట్‌లో తిరుమల విజయకేతనం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎపి ఇఎపి సెట్ ఫలితాల్లో తమ కాలేజీ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ మేరకు కళాశాల డైరెక్టర్లు ఎస్.సాయిరాజు, పి.శ్రీనివాసవర్మ, జి.సతీష్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో జిఎన్.కృష్ణశ్రీ స్టేట్ 64వ ర్యాంకు, డిఎన్.సద్గురుశ్రీ 217వ ర్యాంకు, డి.హాసిని ప్రియ 287వ ర్యాంకు, పిఆర్ఎన్.శ్రీలక్ష్మి 323వ ర్యాంకు, ఎన్‌వి.నమన్విత‌శ్రీ 380వ ర్యాంకు, ఎల్ఎన్.వెంకటసాయి 413వ ర్యాంకు, ఆర్.నంజీవ్ 541వ ర్యాంకు, ఎన్.మణిశంకర్ 847వ ర్యాంకు సాధించారని తెలిపారు. అలాగే ఇంజినీరింగ్ విభాగంలో కెఎన్‌టి.అనురూప్ రెడ్డి స్టేట్ 189వ ర్యాంకు, విఆర్.చరణ్ వర్మ 202వ ర్యాంకు, ఎంఎ.సాయి నాయుడు 266వ ర్యాంకు, డి.సాయిసత్య 272వ ర్యాంకు, పి.హర్షవర్ధన్ 390వ ర్యాంకు, బిఎన్.అఖిల్ రాజీవ్ 399వ ర్యాంకు, విబికె.ప్రవీణ్ వర్మ 441వ ర్యాంకు, కెజెఎన్.సంతోష్ బాబు 456వ ర్యాంకు, ఎంఎం.రామ్ ప్రణవ్ 462వ ర్యాంకు, టిఎన్ఎన్.చంద్రరావు 471వ ర్యాంకు, కె.విష్ణు కౌశిక్ 498వ ర్యాంకులు సాధించారని తెలిపారు. స్టేట్ ర్యాంకులు 500లోపు 17 మంది, వెయ్యిలోపు 30 మంది, 2000 లోపు 65 మంది, 5000 లోపు 131 మంది, 10000 లోపు 223 మంది, 15000లోపు 293 మంది, 20000లోపు 354 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను సంస్థ డైరెక్టర్స్ ఎస్.సాయిరాజు, పి.శ్రీనివాసవర్మ, జి.సతీష్‌బాబు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులో తిరుమల యాజమాన్యం

చిన్నారులకు పండ్లు అందిస్తున్న దాతలు

11 మంది తలసేమియా చిన్నారులకు రక్త మార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 11 మంది తలసేమియా చిన్నారులకు రక్త మార్పిడి నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోల్చితే రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. తలసేమియా, కేన్సర్, డయాలసిస్, ప్రసూతి స్త్రీలకు, ఆపరేషన్లు చేయించుకుంటున్న వారికి అత్యవసరమైనప్పుడు యువకులు స్పందించి రక్తదానం చేయడానికి ముందుకొస్తున్నారని అన్నారు. తలసేమియా చిన్నారులకు, వారి సహాయకులకు భోజనాన్ని మానవత సభ్యులు ఎన్.రామచంద్రరావు ఏర్పాటు చేశారని, అలాగే పండ్లు, ప్రోటీన్ పౌడర్, స్వీట్స్, బన్నులను కృష్ణారెడ్డి మనవడు గుర్రాల అఖిల్‌రెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి.సీతారాం, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, రెడ్‌క్రాస్ గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, డాక్టర్ జి.స్పందన తదితరులు పాల్గొన్నారు.

పుష్ కార్ట్స్ అందిస్తున్న మేయర్ నూర్జహాన్ పెదబాబు

నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

నగరంలో పారిశుధ్య పనులు మెరుగుపరిచే చర్యల్లో భాగంగా నూతనంగా కొనుగోలు చేసిన 49 పుష్ కార్ట్స్ వివిధ సర్కిళ్లకు అందించనున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నగరపాలక సంస్థ పరిధిలో 16 సర్కిళ్లలో సుమారు 700 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారన్నారు. డోర్ కలెక్షన్ చేసి చెత్త సేకరించడానికి ఉపయోగించే (4ఫోర్ వీల్) ట్రాలీ చక్రాలు సరిగా పనిచేయక చాలావరకు ట్రాలీలు మరుగున పడిపోయాయన్నారు. వాహనాలు వెళ్లని ప్రాంతాల్లో చెత్త సేకరణకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ సూచనల మేరకు 49 కొత్త పుష్ కార్ట్స్ కొనుగోలు చేసి 16 సర్కిళ్లలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అందించనున్నట్లు తెలిపారు. సమస్యను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ నిధులు సుమారు రూ.పది లక్షలతో 49 కొత్త పుష్ కార్ట్స్ కొనుగోలు చేసి 16 సర్కిళ్లలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అందించినట్లు తెలిపారు. కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో తడి, పొడి చెత్త వేర్వేరు డబ్బాల్లో వేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, ఎంహెచ్ఒ డాక్టర్ మాలతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు పాల్గొన్నారు.

పెద కొమ్ములేరుపై కూలిన వంతెన

స్తంభించిన రాకపోకలు

ప్రజాశక్తి - కలిదిండి


కూలిన వంతెన

మండలంలోని పోతుమర్రు శివారు పెదకొమ్ములేరుపై వంతెన కూలడంతో రాకపోకలు స్తంభించాయి. ఇరువైపులా ఇనుపరాడ్లు కట్టి దానిపై నుంచి ఎవరూ వెళ్లకుండా మూసేశారు. కలిదిండి నుంచి పోతుమర్రులోని ఈ వంతెన మీదుగా తాడినాడ, చినతాడినాడ మీదుగా ఆకివీడు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ వంతెన నిర్మించి సుమారు 40 ఏళ్లు అవుతుందని స్థానికులు చెబుతున్నారు. అధిక లోడులతో చేపలు, రొయ్యల మేతలు తవుడు, కోళ్ల ఎరువు, పట్టుబడుల సమయంలో చేపలు, రొయ్యలు రవాణా లారీలు, ఎక్స్‌పోర్ట్ వాహనాలు, టిప్పర్ల ద్వారా జరుగుతుంది. వంతెన కూలిపోవడానికి ఇదే ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన కలిదిండి నుంచి కైకలూరు వెళ్లే డ్రెయిన్‌పై వంతెన, కొండంగిలో సిబి కెనాల్‌పై వంతెన కూలిపోయాయి. తాత్కాలికంగా తూములు వేసి పై నుంచి రోడ్డు పోశారు. గత 12 ఏళ్ల క్రితం కోరుకొల్లు నుంచి ఆవకురు వెళ్లే ముదురు కాలువపై వంతెన కూలడంతో ప్రత్యామ్నాయంగా సమీపంలోనే వంతెన నిర్మాణం చేపట్టారు. దానికి ఇరువైపులా బరంతు లేకపోవడంతో నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. గత్యంతరం లేక శిథిలమైన వంతెనపై నుంచే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. పోతుమర్రులోని వంతెనపై నుంచి లోడు వాహనం ఈ పక్క నుంచి ఆ పక్కకు వెళ్లగానే కూలడంతో పెనుప్రమాదం తప్పిందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణంపై దృష్టి సారించి, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఆగిరిపల్లిలో అన్నదానం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

నూజివీడు ఎంఎల్ఎ కొలుసు పార్థసారధిని మంత్రి పదవి వరించడంతో టిడిపి నూజివీడు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, ఆగిరిపల్లి ఆర్యవైశ్య ప్రముఖులు మడుపల్లి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆగిరిపల్లిలోని మడుపల్లి జ్యూయలర్స్ వద్ద సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొండా మంగయ్య, సగ్గుర్తి రమేష్, వార్డు సభ్యులు యండూరు ప్రణీత్, షేక్ ఖాదర్‌బాషా, మాదల బుజ్జి, కుందా శ్రీనివాసరావు, బత్తుల జగన్నాధం, జూలూరు మారుతీలు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న గోపాలకృష్ణ, నేతలు

15 నుంచి రైతు కూలి సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఏలూరులో జరిగే రైతు కూలి సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఏలూరులోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వర్మ మాట్లాడుతూ నేడు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ మహాసభల్లో చర్చిస్తామని అన్నారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచా రైతాంగం, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని, అదేవిధంగా 16వ తేదీన రైతాంగ సమస్యల పైన అనేక సదస్సులను మేధావులతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి ఎస్.లలితకుమారి, రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు

ప్రజాశక్తి - టి.నరసాపురం

శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని అన్ని విధాలుగా ఆదుకుంటామని పోలవరం మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని టి.నరసాపురం పంచాయతీ పరిధిలోని పుట్రేపు గ్రామానికి చెందిన గుర్రం శ్రీను వైసిపి ఓటమి తట్టుకోలేక మనస్తాపంతో ఈనెల ఎనిమిదో తేదీన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. టిబిఆర్ ఫౌండేషన్ తరపున మృతుని కుటుంబానికి రూ.పది వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి త్వరలోనే పార్టీ తరపున వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, అధైర్య పడవద్దని చెప్పారు. మండలంలోని బంధంచర్ల గ్రామానికి చెందిన వైసిపి సోషల్ మీడియాలో కన్వీనర్ నెల్లూరి బాలకృష్ణ కూడా మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కూడా పరామర్శించారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయనతో పాటు వైసిపి మండల కన్వీనర్ ఎస్‌విపికెహెచ్.శ్రీనురాజు, వాసిరెడ్డి మధు, జెసిబి శ్రీను, ఎంపిటిసి సభ్యులు అజ్జా బాలయ్య, నార్లపాటి వెంకటేశ్వరావు, నిరీక్షణరావు, బుక్య వేణు, గుర్రం సంగీతరావు, కట్టూరి నాగరాజు, కాటిక ఏలియా, మోచర్ల ముని కుమారి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, రాష్ట్ర ప్రజల్లో భాగంగా కార్మిక, ఉద్యోగ వర్గాలకు ఇచ్చిన హామీల అమలుకు కూడా పూనుకోవాలని ఐఎఫ్‌టియు నాయకులు కోరారు. స్థానిక ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడారు. టిడిపి కూటమి విజయానికి కారణమైన ప్రజల ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు వారిలో భాగమైన కార్మిక, రైతు, కూలి, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళా రంగాలకిచ్చిన పలు హామీలను అమలు చేయాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

కూటమి నేతల సంబరాలు

ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలిన టిడిపి, జనసేన శ్రేణులు

కామవరపుకోటలో...

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవాని బుధవారం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ప్రజలు వీక్షించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు, డ్వాక్రా మహిళలు వందలాదిగా తరలివచ్చారు. ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్ వీక్షించడానికి వందలాదిగా జనం రావడంతో ప్రభుత్వ ఏర్పాటు చేసిన కుర్చీలు, టెంట్లు సరిపోకపోవడంతో మహిళలు కొందరు ఎండలో నిలబడి ప్రమాణస్వీకారాన్ని వీక్షించారు. అధికారులు వెంటనే స్పందించి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పోలవరం : ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబుకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డ టిజి.భరత్‌కి ఆర్యవైశ్య సంఘం పోలవరం మండల గౌరవ అధ్యక్షులు సింహాద్రి ప్రసాద్, నాళం గాంధీ, పోలవరం మండల ప్రెసిడెంట్ కొల్లిపర వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి మద్దు నగేష్, వైస్ ప్రెసిడెంట్ వైవి.రాజా, మద్దు పోసి, పోలవరం మండల ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కుక్కునూరు : ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం మహోత్సవం సందర్భంగా జనసేన మండల ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పెద్ద తెర మీద ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు వీక్షించారు. అనంతరం మండల కేంద్రంలో జికె.టెక్నాలజీలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెంకన్నబాబు, తడ్రా రవిప్రసాద్, ఆవుల శ్రీను, గంధం నాగరాజు, తూర్పం నరసింహారావు, రఫీ, ధనుస్వామి, భరత్, తోట కృష్ణ, నవీన్, టిడిపి మండలాధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, ఉప సర్పంచి పిచ్చుకరాజు, ముప్పాలా శివయ్య, పులి శ్రీను, రమణ రాజు, నరేంద్రరాజు, అంగిరేకుల బాలాజీ పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, పలు వురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలం నుంచి టిడిపి, జనసేన నాయకులు భారీగా తరలి వెళ్లారు. మండల వ్యాప్తంగా రెండు బస్సులు 30 కార్లలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఉదయం వెళ్లిన కొన్ని వాహనాలు హైవేపై రద్దీగా ఉండటంతో ట్రాఫిక్ జామ్ కావడంతో ముం దుకు వెళ్లలేక మధ్యలోనే ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్ప డిం దని, దీంతో ప్రమాణ స్వీకార కార్యక్రమం చూడ లేకపో య మని పలువురు నాయకులు నిరుత్సాహంతో వెనుదిరిగారు..

జీలుగుమిల్లిలో...

ముదినేపల్లి : చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండలం నుంచి భారీగా టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాల్లో ముదినేపల్లి సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి కేసరపల్లిలోని ప్రమాణ స్వీకారోత్సవ సభా వేదికకు వెళ్లారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి వెళ్లిన వారిలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, నియోజకవర్గ పోల్ మేనేజన్‌మెంట్ ఇన్‌ఛార్జి కొడాలి వినోద్, జనసేన మండలాధ్యక్షులు వీరంకి వెంకయ్య, సిహెచ్.శోభనాద్రి చౌదరి, ఎఎన్.బాబు, బొంగు రవికుమార్, పరసా విశ్వేశ్వరరావు, ఎస్.నాగరాజు, బొర్రా శేషు, పరసా ఏడుకొండలు, దావు నాగరాజు తరలివెళ్లారు.

ఆగిరిపల్లి : చంద్రబాబు ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువత, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. నూజివీడు ఎంఎల్ఎ కొలుసు పార్థసారధికి మంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ట్రాఫిక్ మళ్లింపు

ముదినేపల్లి : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు కార్యక్రమం చేపట్టారు. ముదినేపల్లిలోని వై.కూడలి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ మళ్లించారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం కార్యక్రమం నేపథ్యంలో భీమవరం, కైకలూరు వైపు నుంచి ముదినేపల్లి మీదుగా విజయవాడ వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లించారు. ఈ భారీ వాహనాలను గుడ్లవల్లేరు, పామర్రు మీదుగా విజయ వాడకు దారి మళ్లించారు. ఎస్ఐ వెంకట్‌కుమార్ పర్యవేక్షించారు.

ముసునూరు : చంద్రబాబు ముఖ్యమంత్రిగా, నూజివీడు ఎంఎల్ఎ కొలుసు పార్థసారధి మంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా టిడిపి మండలాధ్యక్షులు దేవినేని ఢలరామ్ ఆధ్వర్యంలో ముసునూరు గ్రామ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు తుమ్మల మధులత, దేవినేని సాంబశివరావు, గారపాటి నరసింహారావు, తోట శ్రీనివాసరావు, పాకనాటి సీతారామాంజనేయులు పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ప్రధాన సెంటర్‌లో టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కామవరపుకోట : చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలం నుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపి శ్రేణులు వందలాదిగా తెల్లవారుజామునే బయలుదేరి ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించి స్వచ్ఛందంగా వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడారు.

ద్వారకాతిరుమలకు టిడిపి నేతల పాదయాత్ర

కామవరపుకోట : చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ప్రమాణ స్వీకారం చేసే రోజున అందరూ పాదయాత్రగా ద్వారకాతిరుమల వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామని మండలంలోని గుంటుపల్లి పంచాయతీకి చెందిన టిడిపి శ్రేణులు రెండేళ్ల క్రితం మొక్కుకున్నారు. ఈ క్రమంలో బుధవారం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంలో గుంటుపల్లి గ్రామ పంచాయతీలోని టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచి, ఎంపిటిసి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం పాదయాత్రగా బయలుదేరి కామవరపుకోట రహదారి బంగ్లా వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళు లర్పించిన అనంతరం ద్వారకా తిరుమల వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతిన వెంకటరావు, సర్పంచి గోరింక దాసు, ఎంపిటిసి సభ్యులు కంఠమనేని అంజిమూర్తి, పుష్పరాజ్యం, వార్డు సభ్యులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిరోధించాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

ఏలూరు అర్బన్ : మాట్లాడుతున్న రత్నప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏలూరు వారు సంయుక్తంగా బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ఆ సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అధ్యక్షతన బాల కార్మిక వ్యవస్థకు నిరోధం, అసంఘటిత కార్మికుల సంక్షేమం అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాల కార్మిక వ్యవస్థను నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది సమిష్టి కృషితో మాత్రమే చేయగలమని సూచించారు. ఎవరైనా బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్నట్లు పౌరుల దృష్టికి వస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చదువును మధ్యలో ఆపేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం చేయాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని బాలబాలికలకు ప్రభుత్వం ఉచితంగా విద్య, ఆహారం ఏర్పాటు చేస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకుని బాలబాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. అసంఘటిత కార్మికులు తమ వివరాలను ఇ-శ్రాం పోర్టల్‌లో నమోదు చేసుకో వాలన్నారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహి స్తున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వారి పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎడిఇ వెంకట అవధాని, క్రాఫ్ట్ కోఆర్డినేటర్ ఆల్ఫ్రెడ్ జెవిఆర్, రవి, ప్యానల్ అడ్వకేట్ పి.రత్నరాజు, కూనా కృష్ణారావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : బాల కార్మికులు లేని సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, బాలలు పనిలో కాకుండా బడిలో ఉండాలని అడవినెక్కలం గ్రామ సర్పంచి వేము రాజు అన్నారు. చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్(క్రాఫ్)ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని బాలల స్నేహపూర్వక గ్రామాలైన అడవినెక్కలం, గొల్లగూడెం, కనసానపల్లి, పోతవరప్పాడు, సింహాద్రి అప్పారావుపేట, వడ్లమాను, రాజవరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినో త్సవం సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంబంధిత సభ్యులు, బాల పంచా యతీ బాలలు, క్రాప్ కో-ఆర్డినేటర్ పి.దివ్య, క్లస్టర్ కో-ఆర్డి నేటర్ ఆర్.శివదుర్గ, సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా టిడిపి : బోడ అనీష్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

టిడిపి కూటమికి ఘన విజయం ఇచ్చిన ఆంధ్ర ప్రజలకు అండగా ఉంటామని ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్‌కుమార్ అన్నారు. ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్‌ను, చింతలపూడి ఎంఎల్ఎగా సొంగా రోషన్‌కుమార్‌ని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు, విజయం కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు టిడిపి ఎప్పటికీ రుణపడి ఉం టుం దన్నారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా చింతలపూడి మం డలంలోని పాత చింతలపూడి గ్రామంలో చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం ఆధ్వ ర్యంలో స్థానిక గ్రామ నాయకులు బోడ అనీష్ కుమార్ అధ్యక్షతన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముళ్ల గిరి అచ్చయ్య, సీనియర్ నాయకులు గన్నమనేని వాసు, ఎస్ సి సెల్ టౌన్ అధ్యక్షుడు కర్లపూడి రాజారత్నం పాల్గొన్నారు.

50 మంది వృద్ధులకు శ్రీనివాస్ అన్నదానం

ప్రజాశక్తి - పోలవరం

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న చిన్నారులు

మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన జి.శ్రీనివాస్ భార్య సుజాత ఐదో వర్ధంతి సందర్భంగా పోలవరంలోని గాంధీజీ వృద్ధాశ్రమంలో సుమారు 50 మంది వృద్ధులకు బుధవారం భోజనాలను ఏర్పాటు చేశారు. సుజాత చిత్రపటానికి ఆమె కుటుంబ సభ్యులు, వృద్ధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తన భార్య సుజాత మరణించినప్పటి నుంచి ప్రతి ఏడాది జూన్ 12వ తేదీన పోలవరం గాంధీజీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తన కుమార్తెలు కుష్మిత, వర్షితల చేతుల మీదుగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఎటువంటి ఆశ్రయం లేక వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు ఒక్క పూట భోజనం పెట్టి వాళ్ల ఆకలి తీర్చడంతో తన భార్య సుజాత ఆత్మకు శాంతి చేకూరుతుందని, తన కుమార్తెలతోనే వృద్ధులకు భోజనాలను వడ్డించడం జరుగుతుందని చెప్పారు. చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన తన కుమార్తెలకు పెద్దల ఆశీర్వచనాలు అందించాలనే భావనతో తన భార్య సుజాత జ్ఞాపకార్థంగా వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుమార్తెలు కుష్మిత, వర్షిత, బావ బానోతు రామకృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో వ్యవసాయాధికారి తనిఖీలు

దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండల కేంద్రమైన బుట్టాయగూడెం గ్రామంలో విత్తన షాపులను మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తనిఖీ చేశారు. స్థానిక బుట్టాయగూడెం గ్రామంలోని శ్రీ సాయి మణికంఠ సీడ్స్, ఫెస్టిసైడ్స్ షాపులో విత్తన నిల్వలను తనిఖీ చేసి అందుబాటులో ఉన్న ధాన్యం విత్తన రకాలు ఎస్‌పిటి -5204 200, ఎంటియు-1064, పిఎల్ఎ-1100, బిపిటి-5204 రకాల నుంచి విత్తన మొలక శాతం, నాణ్యత ప్రమాణలు తెలుసుకోవడం కోసం నమూనాలు సేకరించారు. ఈ విధంగా సేకరించిన నమూనాలను పరీక్షించే నిమిత్తం తాడేపల్లిగూడెంలోని కోడింగ్ సెంటర్‌కి పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు అమ్మే సమయంలో తప్పనిసరిగా బిల్లు రాసి రైతులకు ఇవ్వాలన్నారు. రైతులు కూడా విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా అధికృత విత్తనం షాపుల వద్ద మాత్రమే బిల్లు ద్వారా కొనుగోలు చేయాలన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో, ప్రయివేట్ షాపుల వద్ద అందుబాటులో ఉన్న విత్తనాల రకాలు ఎంటియు-1064, ఎంటియు-1061, బిపిటి-5204, ఎంటియు-112, పిఎల్ఎ-1100 నాణ్యత ప్రమాణాలు లేని విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలలకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని అన్ని పాఠశాలలకు కిట్లు పంపిణీ ప్రారంభించినట్లు మండల విద్యాశాఖాధికారులు టి.రామ్మూర్తి, ఎస్.కల్యాణి తెలిపారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో బుధవారం కిట్లు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటివిడతలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బెల్టులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 41/2017 in A.C.No. 448/2015
M/s. శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, రాజమండ్రి. Rep.by G.P.A.Holder I.Sai Subrahmanyam ... D.Hr.
Vs
M/s. మురళీకృష్ణ ఆటో ఫైనాన్స్ Rep.by Managing Partner & Others ... J.Drs.
2nd JDR: M/s. మురళీకృష్ణ ఆటోఫైనాన్స్ Rep.by Managing Partner & Others శ్రీమతి చాట్రాతి కృష్ణకుమారి, W/o. Late ఉమాశంకర్, Opp. R.T.C. Bus Complex ఏలూరురోడ్డు, జంగారెడ్డి గూడెం
వాయిదా తేది: 05-07-2024
ఈ నెంబరు E.P.లో Award ప్రకారం చేయగా బాకీ రాబట్టుకునే E.P. దాఖలు Rule 54 C.P.C. నోటీసును కోర్టు ద్వారా పోస్టు ద్వారా పంపిన ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయుంచున్నందున కోర్టు వారి వుత్తర్వులు ప్రకారం పైనెంబరు E.P.లో 2వ JDRలో అయిన మీరు పై కోర్టు వారి ఎదుట **ది: 5-7-2024న ఉదయం 10-30 ని॥లకు** లగాయితు స్వయముగా గాని, వకీలు ద్వారాగా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. అట్లు హాజరుకాని పక్షమున మీ పరోక్షమున తీర్మానించబడును.
M.S.S.CHAKRAPANI
Advocate, D.No. 10-2-9, Gowthami Nagar,
కొవ్వూరు Kovvur - 534350 W.G.Dist.
తే:12-6-24 Cell : 9347626845

ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్య పీఠం దూరవిద్య ద్వారా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖాధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్య ద్వారా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా భౌతిక శాస్త్ర ప్రయోగ పరీక్షను బుధవారం నిర్వహించారు. ఈ పరీక్షకు 14 మంది విద్యార్థులకు ఏడుగురు హాజరయ్యారు. రసాయన శాస్త్ర పరీక్షకు 25 మంది హాజరు కావాల్సి ఉండగా 18 మంది హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన తెలిపారు.

15న జాబ్‌మేళా

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్ వెల్ ఏలూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఉదయం పది గంటలకు కలెక్టరేట్ కాంపౌండ్ సెట్‌వెల్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సి.మధుభుషనరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుక పలు కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. స్పందిన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ (ఆంధ్ర ప్రదేశ్ అంతటా), మోహన్ స్పిన్ టెక్స్ (మల్లవల్లి, హనుమాన్ జంక్షన్ దగ్గర) ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 8886882032ను సంప్రదించాలని సి.మధుభుషనరావు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు
EP No.27/2023 in O.S.No.176/2017
Between:
పెద్ది శ్రీను ...DHr / పిటీషనర్
Vs
చల్లా శేషుకుమారి ...JDr / రెస్పాండెంట్
పిటీషనర్ దాఖలు చేసిన పబ్లికేషన్
పై నెంబర్ గల (Order 21, Rule 52 in CPC ప్రకారం దాఖలు అయిన) పిటీషన్‌లో JDr / రెస్పాండెంట్ అయిన చల్లా శేషు కుమారి, W/o.గంగరాజు, D.No.20 D- 12-20, 21, వాసా వారి వీధి, 37 డివిజన్, R.R.Peta, ఏలూరు, Eluru Dist., వారికి పై నెంబర్ గల పిటీషన్‌లో **ది.24-06-24వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలను కోర్టు వారికి తెలియపరచుకొనవచ్చును. లేని యెడల సదరు పిటీషన్‌ను ఏకపక్షముగా తీర్మానము చేయుదురు అని ఇందుమూలంగా తెలియపరచడమైనది.
కొఠారి క్రిష్ణకిషోర్
ది.8-6-24 అడ్వకేట్
ఏలూరు సెల్: 99484 38590

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్, జంగారెడ్డిగూడెం
O.S.No.183/2021
1. Sri Shaik Mahaboobjani ...Petitioner/Plaintiff
Vs
2.Sri Tiparthi Gruha murthy ...Respondent/Defendant
టు:
ప్రతివాది : తిపర్తి గృహమూర్తి, సుబ్రహ్మణ్యం, గ్రామపంచాయతి, ఉద్యోగి, కొప్పర్రు గ్రామం, నరసాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
ఈ నంబరు దావాలో శ్రీకోర్టు వారు మీకు దావా సమన్లు రిజిష్టరు పోస్టు ద్వారాను, కోర్టు వారి ద్వారాను ఎన్నిమార్లు పంపించిననూ మీరు బుద్ధిపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయు చున్నందున ది.21-6-2024 తేది సమయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపున న్యాయవాది వారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.
కోర్టు వారి అనుమతితో
మోదేపల్లి నాగులు
న్యాయవాది,
జంగారెడ్డిగూడెం జంగారెడ్డిగూడెం.
12.06.2024 సెల్: 9640719598

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ELURU
O.S.475/2022
Between:
The Senior Branch Manager, Bank of Baroda, Eluru ...Plaintiff
And
D1 : Pagadala Krishna Swathi, D/o.Murali Krishna, D.No.7-320, Prasanth Nagar, Opp. St. Thomas, Nuzivid.
D2 : Pagadala Murali Krishna, S/o.Rama Mohan Rao, D.No.7-320, Prasanth Nagar, Opp. St. Thomas, Nuzivid.
D3: Pagadala Jhansi Rani, W/o.Murali Krishna, D.No.7-320, Prasanth Nagar, Opp St. Thomas, Nuzivid.
D4 : Vydadi Jyothi Sree, W/o.Komala Sri Ram, Teacher, D.No.117, Samatha Nagar, Nuzivid. ...Defendant
పై నెంబరు దావాలో శ్రీకోర్టు వారు D1 to D4 లకు ఎన్నిపర్యాయములు నోటీసు పంపినను అమలు జరగని కారణంచే ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు అమలుకు ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు దావా వాయిదా తేదిన **26-06-2024న** అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన మీరుగాని మీ అడ్వకేటు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని ఎడల దావా మీ పరోక్షంగా విచారించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
KANALA RAMA KRISHNA RAO
ఏలూరు Advocate, Eluru.
11-6-2024 Cell: 89194 83189